విశాలాంధ్ర అనంతపురం
www.visalaandhra.com
కర్నూలు, గురువారం 13, జూన్ 2024

భాష్యం స్కూల్‌ను సీజ్ చేయాలి

- నిబంధనలు తుంగలో తొక్కారు..
- రకరకాల కోర్సుల పేర్లతో అధిక ఫీజులు వసూళ్లు
- ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో అనంతపురంలో ధర్నా

ఆందోళన చేస్తున్న ఏఐఎస్ఎఫ్ నాయకులు

విశాలాంధ్ర-జేఎన్‌టీయూఏ .. అనంతపురం పట్టణంలో ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా అపామెంట్లలో నడుపుతున్న భాష్యం స్కూల్‌ను సీజ్ చేయాలని బుధవారం ఐక్య విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో భాష్యం పాఠశాల ధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా ఏఐఎస్ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి కుళ్లాయిస్వామి, ఎస్ఎస్‌యుఐ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యనుమల నరేష్ ,ఏఐఎస్బి జిల్లా కార్యదర్శి పృథ్వి, వి ఎస్ ఐ వి రాష్ట్ర కార్యదర్శి వినోద్ కుమార్, ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు రమణయ్య, ఎన్ ఎస్ యు ఐ జిల్లా అధ్యక్షులు ఓబులేష్ మాట్లాడుతూ... కమర్షియల్ బిల్డింగ్లలో భాష్యం పాఠశాల నడుపుతున్న వాటికి గ్రౌండ్ లేకపోయినా నిబంధనలకు విరుద్ధంగా ఉన్న ఇష్టానుసారంగా విద్యాసంస్థలకు అనుమతులు మంజూరు చేస్తున్న డిప్యూటీ డిఈఓ శ్రీనివాసరావును సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు.. భాష్యం పాఠశాలలో పాఠశాల పేరుతో ముద్రించిన పుస్తకాలు అమ్ముతున్నారని జిల్లా విద్యాశాఖ అధికారులకు తెలియజేసిన స్పందించలేదని మండిపడ్డారు. ప్రభుత్వ నిబంధన తుంగలో తొక్కుతూ రకరకాల కోర్సులు ఏర్పాటు చేసుకొని ఒక్కొక్క కోర్సుకు ఒక్కొక్క ఫీజు చొప్పున విద్యాసంస్థల వసూలు చేస్తున్నారని జిల్లా విద్యాశాఖ అధికారులకు తెలిసిన చూసీచూడనట్టు వివరిస్తున్నారని జిల్లా విద్యాశాఖ అధికారుల పైన మండిపడ్డారు.. ప్రభుత్వం నిర్ణయించిన ఫీజు పట్టికను నగరంలో ఏ విద్యాసంస్థలు పాటించకుండా ఆ ఫీజు పట్టికను తుంగలో తొక్కుతున్నారని పేర్కొన్నారు ..సెలవు దినాలలో తరగతులు నిర్వహిస్తున్న భాష్యం స్కూల్ ను సీజ్ చేయాలని పేర్కొన్నారు. విద్యా సంవత్సరం ప్రారంభం కాకముందే ముందస్తు అడ్మిషన్లు చేస్తు, నిబంధనలను తుంగలో తొక్కుతూ పాఠశాల పేరుతో ముద్రించిన పాఠ్యపుస్తకాలు అమ్ముతున్న అపార్ట్మెంట్లో నడుపుతున్న భాష్యం స్కూల్‌ను వెంటనే సీట్ చేయాలని డిమాండ్ చేశారు లేని పక్షంలో ఐక్య విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఉద్యమాలకు శ్రీకారం చుడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఐక్య విద్యార్థి సంఘాల నాయకులు హనుమంతు రాయుడు, వంశీ మంజునాథ్ ఉమా మహేష్ హరికృష్ణ హర్ష శేఖర్ రారాజు ఆనంద్, నిశాంత్ కార్తీక్ యశ్వంత్ కుమార్, అభిగణేష్ పాల్గొన్నారు.

వైద్య సిబ్బంది అప్రమత్తంగా ఉండాలి

- వర్షాలు కురుస్తున్నందున సీజనల్ వ్యాధులపై దృష్టి పెట్టండి
- జిల్లా మలేరియా అధికారి డి.ఓబులు

విశాలాంధ్ర-అనంతపురం: జిల్లా వ్యాప్తంగా వర్షాలు కురుస్తున్నందున సబ్ యూనిట్ అధికారులు అందరూ తమ తమ ప్రాంతాలలో నిత్యం పర్యటిస్తూ వైద్య ఆరోగ్య సిబ్బందిని అప్రమత్తం చేయాలని, ప్రజలు దోమకాటు బారిన పడకుండా చూసుకోవాల్సిన బాధ్యత ఎంతైనా ఉందని జిల్లా మలేరియా అధికారి డి.ఓబులు పేర్కొన్నారు. బుధవారం నగరంలోని డిఎంఓ కార్యాలయంలో సబ్ యూనిట్ అధికారుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా డిఎంఓ మాట్లాడుతూ... జాతీయ కీటక జనిత రోగ నియంత్రణ కార్యక్రమం కింద దోమలు ప్రజారోగ్యానికి ప్రధాన శత్రువులని, దోమల ద్వారా వచ్చే మలేరియా, బోద వ్యాధి, డెంగ్యూ, మెదడువాపు, చికెన్ గునియా వంటి వ్యాధులు రాకుండా జిల్లాలోని అన్ని గ్రామీణ ప్రాంతాలలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలోని సిబ్బందిని మమేకం చేసుకుంటూ గ్రామపంచాయతీ సిబ్బంది సహాయ సహకారాలతో జిల్లాలో సీజనల్ వ్యాధులు ప్రబలకుండా చూడాల్సిన బాధ్యత సబ్ యూనిట్ అధికారులపైన ఉన్నదన్నారు. జూన్ మాసమంతా జిల్లాలోని ఏదో ఒక గ్రామంలో ఏదో ఒక చోట మలేరియా వ్యతిరేక మాస ఉత్సవాల ర్యాలీతోపాటు ఆ ప్రాంత ప్రజలకు అవగాహన సమావేశం నిర్వహించాలన్నారు. జిల్లాలో వర్షాలు కురుస్తున్నందున పట్టణ మరియు గ్రామీణ ప్రాంతాలలో సాయంకాలంపూట క్రమం తప్పకుండా ఫాగింగ్ చేయాలన్నారు. అపరిశుభ్రమైన వాతావరణంలో మురికికుంటలలో దోమలకు ఆలవాలమైన చోట ఆయిల్ బాల్స్ వేసి వాటిని నిరోధించాలన్నారు. జిల్లాలో లైనింగ్ ఏరియాస్ ఎక్కడెక్కడ ఉన్నాయో వాటిని గుర్తించి వివరాలు అందజేయాలన్నారు. జిల్లాలో ఏ ఒక్కరూ సీజనల్ వ్యాధులతో మరణించకుండా ప్రణాళికాబద్ధంగా పలు శాఖల మండల స్థాయి అధికారులతో సబ్ యూనిట్ అధికారులు మమేకమై పనిచేయాలన్నారు. జిల్లాలో అందరూ కలిసికట్టుగా పనిచేసి మలేరియా, డెంగ్యూ వ్యాధులను అరికట్టడానికై వారానికి ఒకసారి మండల స్థాయి అధికారులతో తరచూ సమావేశాలు కావాలన్నారు. జిల్లాలో విస్తృతస్థాయిలో ఫ్రైడే డ్రై డే కార్యక్రమం పట్ల ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. ప్రతి శుక్రవారం తాను కూడా జిల్లాలో ఏదో ఒక ప్రాంతాన్ని తనిఖీ చేయడం జరుగుతుందన్నారు. ఇంతకుముందు కేసులు వచ్చిన ప్రాంతాలలో మండల స్థాయి అధికారులు పర్యటించాలని, అక్కడ మలేరియా, డెంగ్యూ వ్యాధులపై విస్తృతంగా అవగాహన కల్పించడానికి సమావేశాలు నిర్వహించాలన్నారు. ఐఈసీ యాక్టివిటీలను చేపట్టాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ముద్రించిన కరపత్రాలను ఇంటింటికీ పంపిణీ చేసి డెంగ్యూ జ్వరం నివారణ పై అవగాహన కల్పించాలన్నారు. ఈ సమావేశంలో ఏఎంఓకే సత్యనారాయణ, ఎంపీహెచ్వోలు జి.గిరిధర్ రెడ్డి, రమేష్, బత్తుల కోదండరాంరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

అక్రమ మద్యం విక్రేత అరెస్టు...

08 బాక్సుల డిఫెన్సు మద్యం, కారు స్వాధీనం

విశాలాంధ్ర-అనంతపురం: ఎస్పీ గౌతమిశాలి ఆదేశాలతో అనంతపురం సెబ్ పోలీసులు భారీగా డిఫెన్సు మద్యం పట్టుకున్నారు. సెబ్ అదనపు ఎస్పీ జి.రామకృష్ణ పర్యవేక్షణలో... అనంతపురం సెబ్ సి.ఐ యల్లయ్య వారి సిబ్బందితో కలిసి రాప్తాడు మండల పరిధిలోని పంగలరోడ్డు వద్ద ఆకుతోటపల్లి గ్రామానికి చెందిన బులగొండ చంద్రమోహన్ వద్ద నుండి 08 డిఫెన్సు మద్యం బాక్సులు సీజ్ చేయడమైనది . మద్యం బాక్సులు నందు 96(750ఎంల్) డిఫెన్సు మద్యం బాటిళ్ళు మరియు ఒక కారును సీజ్ చేశారు. వీటి విలువ సుమారు రూ. 1,52,100 వరకు ఉంటుంది. అనంతపురం నగరంలోలో అధిక ధరలకు విక్రయించడానికి అక్రమంగా తరలిస్తుండగా పట్టుబడ్డారని సి.ఐ యల్లయ్య తెలిపారు.

ఎన్టీఆర్ విగ్రహానికి నివాళులు

విశాలాంధ్ర- జెఎన్టియు ఏ: ఏపీ సీఎం చంద్రబాబు ప్రమాణస్వీకారంతో జవహర్లాల్ నెహ్రూ సాంకేతిక విశ్వవిద్యాలయంలోని ఎన్టీఆర్ ఆడిటోరియం ఆవరణంలో ఉన్న ఎన్టీఆర్ విగ్రహానికి బాలకృష్ణ అభిమాని , బోధ నేతర ఉద్యోగి ఎస్. సుధాకర్ పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సుపరిపాలన, ఆర్థిక ప్రగతి, ఉద్యోగుల సంక్షేమం, విశ్వవిద్యాలయ అభివృద్ధి, విద్యార్థులకు ఫీజు రీయంబర్స్మెంట్ పున ప్రారంభం సీఎం చంద్రబాబు కృషి చేస్తారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు బోధ నేతర ఉద్యోగులు, అవుట్ సోర్సింగ్ ఉద్యోగులు, అభిమానులు పాల్గొన్నారు.

డ్యాం, కాలువల ఆధునీకరణకు చర్యలు చేపట్టాలి

విశాలాంధ్ర బ్యూరో-అనంతపురం : గార్లదిన్నె మండలంలోని ఎంపీఆర్ (మిడ్ పెన్నార్ రిజర్వాయర్) డ్యాంను జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, సమగ్రంగా పరిశీలించారు. బుధవారం ఎంపీఆర్ డ్యాంను పరిశీలించి డ్యాంలో నీటి నిల్వ, పూర్తిస్థాయి నీటిమట్టం, ఈ సీజన్లో ఎంత నీరు వచ్చే అవకాశం ఉంది, కాలువల పరిస్థితి, ఆయకట్టు ఎంత ఉంది, గెస్ట్ హౌస్‌ల స్థితిగతులు, తదితర అన్ని రకాల వివరాలను జిల్లా కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఎంపీఆర్ డ్యాం, కాలువల ఆధునీకరణకు అవసరమైన చర్యలు చేపట్టాలన్నారు. డ్యాం కింద కాలువల పరిశీలనకు అవసరమైన లస్కర్ల కోసం ప్రతిపాదనలు పంపించాలన్నారు. డ్యాం గేట్ల మరమ్మతులు చేయించేలా చూడాల న్నారు. డ్యాం వద్ద టూరిజం అభివృద్ధికి ఉన్న అవకాశాలను పరిశీలించాలన్నారు. డ్యాం పరిధిలో ఉన్న రెండు కాలువల కింద 77 వేల ఎకరాల ఆయకట్టు ఉండగా ప్రతి సీజన్లోనూ పూర్తిస్థాయిలో ఆయకట్టుకు నీరందిస్తున్నారా లేదా అనేది ఆరా తీసి, చివరి ఆయకట్టు వరకు నీరు అందించేలా పర్యవేక్షణ చేయాలని అధికారులను ఆదేశించారు. ఎంపీఆర్ డ్యాం నుంచి గ్రామాలకు తాగునీటి సరఫరా ఇబ్బంది లేకుండా కొనసాగించాలన్నారు. డ్యాం నుంచి ఎలాంటి లీకేజీలు జరగకుండా చూడాలన్నారు. నీటి సరఫరా ప్రణాళిక సిద్ధం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో హెచ్.ఎల్.సి ఎస్ఈ రాజశేఖర్, ఈఈ వెంకటరమణారెడ్డి, తహసిల్దార్ హనుమాన్ నాయక్, ఈఓఆర్డి వెంకటలక్ష్మి, సీఐ శ్రీధర్, ఎస్సై గౌస్, డిప్యూటీ తహసిల్దార్ విజయకుమార్, వ్యవసాయ అధికారి సోమశేఖర్ పాల్గొన్నారు.

ఆర్టీసీని అభివృద్ధి పథంలో నడపాలి.. కలెక్టర్

విశాలాంధ్ర-అనంతపురం: ఏపీఎస్ఆర్టీసీని అభివృద్ధి పథంలో నడిపించేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి ఆదేశించారు. బుధవారం అనంతపురం కలెక్టరేట్లోని మినీ కాన్ఫరెన్స్ హాల్లో ఏపీఎస్ఆర్టీసీ డిపార్ట్మెంటల్ యాక్టివిటీలపై జిల్లా కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. కలెక్టర్ మాట్లాడుతూ అనంతపురం నుంచి హైదరాబాద్, బెంగళూరులకు వోల్వో బస్సులను ఏర్పాటు చేసేలా ప్రతిపాదనలను పంపించాలన్నారు. ఆర్టీసీ కండక్టర్లు, డ్రైవర్లకు స్కిల్ డెవలప్మెంట్ నుంచి శిక్షణ కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. రాయితీ పాసులపై విస్తృతంగా అవగాహన కల్పించాలని, బాలికలకు పాసుల విషయమై తెలియజేసేలా, వారు ఈ సౌకర్యాన్ని ఉపయోగించుకునేలా చూడాలన్నారు. ఆర్టీసీ యాక్టివిటీల గురించి పూర్తిగా అడిగి తెలుసుకున్నారు. సమావేశంలో ఏపీఎస్ఆర్టీసీ ఆర్ఎం సుమంత్, డిపిఓ ప్రభాకర్ రావు, ఆర్డబ్ల్యూఎస్ ఎస్ఇ ఎహసాన్ భాష, డ్వామా పిడి వేణుగోపాల్ రెడ్డి పాల్గొన్నారు.

సమస్యలను సకాలంలో పరిష్కరించాలి..

విశాలాంధ్ర బ్యూరో-అనంతపురం: తహసీల్దార్ కార్యాలయంలో సమస్యలను సకాలంలో పరిష్కరించాలని కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్. ఆదేశించారు. బుధవారం సాయంత్రం గార్లదిన్నె తహసీల్దార్ కార్యాలయాన్ని తనిఖీ చేశారు. ఆయన మాట్లాడుతూ మండలంలోని భూ సమస్యలను తహసీల్దార్, పోలీసు వారితో సమ న్వయం చేసుకుంటూ కలిసికట్టుగా పరిష్కరించా లన్నారు. పూర్తిగా సిబ్బంది ఉన్నారా, ఏమైనా సమస్యలు ఉన్నాయా అని ఆరా తీశారు.

పచ్చదనంతో కళకళలాడాలి

విశాలాంధ్ర-అనంతపురం: అనంతపురం నగరంలోని జిల్లా కలెక్టర్ క్యాంప్ కార్యాలయం పరిసర ప్రాంతాల్లో చెట్లు, మొక్కల పెంపకం చేపట్టాలని, పరిసర ప్రాంతాలన్నీ పచ్చదనంతో కళకళలాడాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, ఐ.ఏ.ఎస్ ఆదేశించారు. బుధవారం సాయంత్రం జిల్లా కలెక్టర్ క్యాంప్ కార్యాలయం, జాయింట్ కలెక్టర్, మున్సిపల్ కమిషనర్, డిఆర్ఓ క్యాంప్ కార్యాలయాల ఎదురుగా మెయిన్ రోడ్డు వరకు చేపట్టిన మొక్కల పెంపకాన్ని జిల్లా కలెక్టర్ పరిశీలించి, ఎంపిక చేసిన వివిధ రకాల మొక్కలను నాటాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో నగర పాలక సంస్థ కమిషనర్ మేఘ స్వరూప్, హార్టికల్చర్ ఏడి లక్ష్మీప్రసన్న, తహసిల్దార్ శివరామిరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

సీఎం చంద్రబాబుతోనే రాష్ట్ర అభివృద్ధి

తాడిపత్రి టీడీపీ మహిళా కౌన్సిలర్ జింకా లక్ష్మీదేవి

విశాలాంధ్ర-తాడిపత్రి: పట్టణంలోని నాలుగో వార్డ్‌లో తెలుగుదేశం మహిళా కౌన్సిలర్ జింకా లక్ష్మీదేవి ఆధ్వర్యంలో ఆ కాలనీ మహిళలతో కలిసి చంద్ర బాబు నాయుడు ప్రమాణ స్వీకారం సందర్భంగా కేక్ కట్ చేసి ఘనంగా ప్రమాణ స్వీకారం వేడుకలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి చెందాలంటే చంద్రబాబు నాయుడు తోనే సాధ్యమన్నారు. గతంలో పోలవరం ప్రాజెక్టు దాదాపు 75% పూర్తి చేశారు. అలాగే అమరావతిలో రాజధాని నిర్మాణం చేపట్టి తన అభివృద్ధి ఏంటో చూపించారు అన్నారు. రాబోవు రోజుల్లో యువతకు ఉద్యోగాల కల్పన చేపట్టి నిరుద్యోగం లేకుండా చేస్తాడన్నారు. అంతేకాకుండా తాడిపత్రి ఎమ్మెల్యే జేసీ అస్మిత్ రెడ్డి తాడిపత్రి నియోజకవర్గ అభివృద్ధి లేని విధంగా అభివృద్ధి చేసి చూపిస్తారన్నారు. జెసి కుటుంబం దాదాపు 40 సంవత్స రాలు తాడిపత్రి అభివృద్ధికి పాటుపడ్డారన్నారు. ప్రమాణ స్వీకా రం సందర్భంగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకి, జనసేన అధినేత పవన్ కళ్యాణ్‌కు శుభాకాంక్షలు తెలియజేశారు.

రైతు భరోసా కేంద్రం తనిఖీ చేసిన ఏఓ

విశాలాంధ్ర - అగళి : మండల పరిధిలోని హెద్ది హళ్లి రైతు భరోసా కేంద్రాన్ని మండల వ్యవసాయ అధికారి శేఖర్ నాయక ఆకస్మికంగా తనిఖీ చేశారు. ప్రభుత్వం సబ్సిడీ ధరలతో కంది విత్త నాలను సరఫరా చేస్తుందని, కావున రైతులు ఈ సదవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు.వేరుశనగ విత్తనాలను రైతులు మంచి అదును లోనే విత్తుకోవాలని సూచించారు. అరకొర పదును లో విత్తనాలు విత్తితే సరిగా మొలకెత్తవన్నారు.

అంబరాన్నంటిన టీడీపీ సంబరాలు

- రాష్ట్ర మంత్రిగా ప్రమాణ స్వీకారం చేసిన పయ్యావుల కేశవ్
- 39 సంవత్సరాలు తర్వాత ఉరవకొండ నియోజకవర్గానికి మంత్రి పదవి ..

మంత్రి పయ్యావుల కేశవ్ ఫైల్

విశాలాంధ్ర-ఉరవకొండ : 39 సంవత్సరాల తర్వాత ఉరవకొండ నియోజక వర్గానికి మంత్రి పదవి రావడంతో నియోజకవర్గ ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. 1985 సంవత్సరంలో తెలుగుదేశం పార్టీ తరఫున గెలిచిన గుర్రం నారాయణప్ప దివంగత ఎన్.టి.రామారావు మంత్రివర్గంలో పౌరసరఫరాల శాఖ మంత్రిగా పనిచేశారు. అప్పటినుంచి ఇప్పటివరకు ఉరవకొండ నియోజకవర్గానికి మంత్రి పదవి రాలేదు. 1999 సంవత్సరం నుంచి ఇక్కడ గెలిచిన అభ్యర్థుల వారి పార్టీ రాష్ట్రంలో అధికారంలో రాకపోవడంతో ప్రతిపక్షం ఎమ్మెల్యేలుగా కొనసాగుతూ వచ్చారు. 39 సంవత్సరాల అనంతరం 2024 సార్వత్రిక ఎన్నికల్లో ఎమ్మెల్యేగా పయ్యావుల కేశవ్ గెలవడం మరియు వారి పార్టీ కూడా రాష్ట్రంలో అధికారంలోకి రావడంతో కేశవ్ కు మంత్రి పదవి రావడం జరిగింది. పయ్యావుల కేశవ్ 1994 సంవత్సరంలో చిన్న వయసులోనే మొదటిసారిగా రాజకీయాల్లోకి వచ్చి ఎమ్మెల్యేగా గెలుపొందారు. అనంతరం ఆయన 2004, సార్వత్రిక ఎన్నికలతో పాటు 2009, మరియు 2019,2024 ఎన్నికలలో కూడా ఎమ్మెల్యేగా గెలుపొందారు. ఏడు సార్లు పోటీ చేయగా ఐదు సార్లు గెలుపొందారు. పార్టీలో అత్యంత సీనియర్ నాయకులుగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకి అత్యంత సన్నిహితుడిగా కేశవ్ కొనసాగుతూ వస్తున్నారు. కేశవ్ మంత్రివర్గంలో స్థానం సంపాదించడంతో ఉరవకొండ నియోజకవర్గం అన్ని రంగాల్లో కూడా అభివృద్ధి సాధిస్తుందని నియోజకవర్గ ప్రజలు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు. పయ్యావుల కేశవ్ ఉరవకొండ మండలం పెద్ద కౌకుంట్ల గ్రామంలో 14 మే 1965 లో పయ్యావుల వెంకటనారాయణప్ప, ఓబులమ్మ దంపతులకు జన్మించారు. కేశవ్ ఎంబీఏను పూర్తి చేశారు. కేశవ్ కు భార్య హేమలత, కుమారులు విక్రమసింహ, విజయసింహ ఉన్నారు. కేశవ్ 2015 సంవత్సరంలో ఎమ్మెల్సీగా స్థానిక సంస్థల నుంచి గెలుపొంది శాసనమండలిలో చీఫ్ విప్ గా కూడా పనిచేశారు. 2019 శాసనసభలో పీఏసీ చైర్మన్గా కూడా పనిచేశారు. రాష్ట్ర మంత్రిగా బుధవారం కేశవ్ ప్రమాణస్వీకారం చేయడంతో ఉరవకొండ నియోజకవర్గం లో టీడిపి నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున సంబరాలు చేసుకున్నారు. నియోజకవర్గంలోని అన్ని మండలాల్లో కూడా కేకులు కట్ చేసి బాణాసంచా కాల్చి సంబరాలు చేసుకున్నారు.

ప్రమాణ స్వీకార వీక్షణ

శింగనమలలో చంద్రబాబు ప్రమాణ స్వీకార మహోత్సవాన్ని వీక్షిస్తున్న ప్రజలు

విశాలాంధ్ర -శింగనమల: శింగనమల మండల కేంద్రంలోని ఎంపిడీఓ ఆఫీస్ ఆవరణంలో ఎంపీడీవో రమణఆధ్వర్యంలో మన రాష్ట్ర నూతన ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రమాణ స్వీకార కార్యక్రమాన్ని వీక్షించేందుకు ప్రత్యక్ష ప్రచారం తెరను ఏర్పాటు చేసారు. టిడిపి, జనసేన అధినేతలు చంద్రబాబు, పవన్ కళ్యాణ్ ఇతర మంత్రులు ప్రమాణ స్వీకార కార్యక్రమాన్ని మండల వ్యాప్తంగా ఉన్న ప్రజలు అభిమానులువీక్షించారు. ఈ కార్యక్రమానికి మండల అధికారులు, టిడిపి, జనసేన, బిజెపి కార్యకర్తలు, నాయకులు, అభిమానులు మహిళలు పెద్ద ఎత్తున తరలి వచ్చి వీక్షించారు.

ఆనందంలో బొమ్మనహాల్ వాసులు

విశాలాంధ్ర-బొమ్మనహాల్: మండల కేంద్రమైన బొమ్మనహాల్ జిల్లా పరిషత్ హైస్కూల్ వద్ద బుధవారం రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రమాణ స్వీకారం మహోత్సవాన్ని ప్రత్యక్ష ప్రసార కార్యక్రమాన్ని ఏర్పాటు చేసారు. తెలుగుదేశం నాయకుడు పయ్యావుల అనిల్ టివి ఏర్పాటు చేశారు. కేసరపల్లిలో జరుగుతున్న ప్రమాణ స్వీకారం మహోత్సవాన్ని మహిళలు, గ్రామస్తులు పాల్గొని ఆనందాన్ని వ్యక్తం చేశారు. ప్రసార కార్యక్రమాన్ని ఏర్పాటు చేసిన పయ్యావుల అనిల్‌కు గ్రామస్తులు అభినందనలు తెలిపారు. ఇలాంటి విధానాన్ని ఏర్పాటు చేయటం ఇదే మొదటిసారి. ప్రత్యేక ప్రసార కార్యక్రమంలో తాహాశీల్దార్, రామాంజిమ్మ, ఈఓపిఆర్డి దాస్, మండల పరిషత్ మాజీ ఉపాధ్యక్షులు పయ్యావుల మోహన్ బాబు, సర్పంచ్, వన్నమ్మ, ఉపసర్పంచ్ పయ్యావుల హనుమంతప్ప ఎఈ లక్ష్మిరెడ్డి, జెఈఈ జగదీష్, పశువైద్య అధికారి, వేంకటరెడ్డి, ఎపిఓ రమేష్, పంచాయతీ కార్యదర్శులు లోకేష్, ఫకృద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

తెలుగు తమ్ముళ్లు సంబరాలు..

విశాలాంధ్ర-బొమ్మనహాల్: తెలుగుదేశం అధినేత చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి గా బుధవారం ప్రమాణస్వీకారం చేసిన సందర్భంగా బొమ్మనహాల్ మండలంలో తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు అభిమానులు సంబరాలు చేసుకున్నారు. మండలంలోని దేవగరి, దేవగరి క్రాస్, ఉద్దేహాల్, శ్రీధరఘట్ట తదితర గ్రామాలలో పెద్ద ఎత్తున టపాసులు కాల్చి కేక్ కట్ చేసి స్వీట్ పంచారు శ్రీధరఘట్ట గ్రామంలో బలరాంరెడ్డి మొక్కలు నాటారు. దేవగిరి గ్రామంలో కటిగె నారాయణ అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తెలుగు రైతు రాష్ట్ర ఉపాధ్యక్షులు కొండాపురం కేశవరెడ్డి, నాయకులు బలరాం,ఎర్రగుంట్ల వెంకటేశులు, అప్పారావు, మల్లీడు శీన, ముల్లంగి భాస్కర్, సొల్లపురం బాబు, పయ్యావుల అనిల్, గ్యాస్ గోవింద, నాగరాజు మారినేని ఆంజనేయులు పాల్గొన్నారు.

ఆలయాల్లో టీడీపీ కార్యకర్తల పూజలు

విశాలాంధ్ర-కళ్యాణదుర్గం : రాష్ట్ర ముఖ్యమంత్రిగా నాలుగోసారి నారా చంద్రబాబు నాయుడు ప్రమాణ స్వీకారం చేసిన సందర్భంగా కళ్యాణదుర్గం లో ఆ పార్టీ కార్యకర్తలు సంబరాలు చేసుకున్నారు. రాష్ట్రంలో అభివృద్ధి, సంక్షేమం సమపాళ్లలో తీసుకెళ్లే దిశగా చంద్రబాబు ప్రయత్నం చేస్తారని కార్యకర్తలు ఆశాభావం వ్యక్తం చేశారు. బుధవారం స్థానిక పట్టాభి రామస్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు చేసి కేక్ కట్ చేశారు. నారాయణ పాఠశాలలో ప్రభుత్వ, ప్రైవేటు ఉపాధ్యాయులు కేక్ కట్ చేసి సంబరాలు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు జీవి ఆంజనేయులు, రాజగోపాల్, రాజారామ్, రామన్న, రామాంజనే యులు, సాయినాథ్ ఉపాధ్యాయులు నరసింహులు, మధు,, బాపూజి , వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

విశాలాంధ్ర శ్రీ సత్యసాయి
www.visalaandhra.com
కర్నూలు, గురువారం 13, జూన్ 2024

తొలిసారి గెలుపుతో సవితమ్మను వరించిన మంత్రి పదవి

ఆనందంలో కార్యకర్తలు, అభిమానులు ..

విశాలాంధ్ర-పెనుకొండ : పెనుకొండ నియోజకవర్గానికి నూతనంగా ఎంపికైన ఎమ్మెల్యే సవితమ్మకు అనూహ్యంగా మంత్రి పదవి వరించింది ఆమె తొలిసారిగా ఎన్నికలలో పోటీ చేయడం అత్యధిక మెజార్టీతో గెలవడంతో ఆమెకు తొలి క్యాబినెట్‌లోని ప్రాధాన్యత లభించింది. బుధవారం ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు తో సహా ఆమె ప్రమాణ స్వీకారం చేశారు. ఆమె కుటుంబ వివరాలు ఆమె 1977 జనవరి 15వ తేదీన మాజీ మంత్రి ఎస్ రామచంద్ర రెడ్డి గాయిత్రమ్మ ఆమె 5వ సంతానంగా జన్మించారు. ఆమెకు ఇద్దరు అన్నలు ఇద్దరు అక్కలు ఉన్నారు సవితమ్మ డిగ్రీ పూర్తి చేశారు 2005లో రాజకీయ ప్రవేశం చేశారు. 2018 నుంచి టిడిపిలో చురకైన కార్యకర్తగా పనిచేస్తున్నారు. అప్పటినుంచి రాష్ట్ర తెలుగు దేశం పార్టీ కార్యనిర్వాహ కార్యదర్శిగా విధులు నిర్వహిస్తు న్నారు, ఆమెకు వెంకటేశ్వరరావు అనే వ్యక్తితో పెళ్లి జరిగింది, వారికి జగదీష్ సాయి అనే కుమారుడు ఉన్నారు, ఆమెకు 2024 ఏప్రిల్ లో జరిగే సాధారణ ఎన్నికలలో టిడిపి తరఫున పోటీ చేసే అవకాశం దొరికింది, ఆమె రాష్ట్ర శిశు మహిళ సంక్షేమ శాఖ మంత్రి ఉషశ్రీ చరణ్ మీద పోటీ చేసి 33 388 ఓట్ల మెజార్టీతో విజయం సాధించారు, ఇప్పుడు జూన్12న జరిగిన మంత్రి వర్గలో చోటు లభించింది, వైయస్సార్ ప్రభుత్వం అధికారంలో ఉండగా అనేక అక్రమ కేసులు బనాయించి ఆమెకు ఆర్థికంగా అనేక ఇబ్బందులకు గురి చేశారు. ఆమె అనేక సేవా కార్యక్ర మాలు నిర్వహించారు. అన్న క్యాంటీన్ 18 నెలల పాటు 5 రూపాయలకే రుచికరమైన భోజనాన్ని ప్రతిరోజు 400 మందికి చొప్పున సమకూరుస్తున్నారు, అలాగే గుట్టూరు, సోమందేపల్లి, రొద్దం ప్రభుత్వాసుపత్రులలో ప్రతివారం గర్భవతులకు రుచికరమైన ఆహార పదార్థాలు అందిస్తున్నారు. కరోనా సమయంలో నిత్యావసర వస్తువులు శానిటైజర్లు మాస్కులు పంపిణీ చేశారు, ఏటా తన పుట్టినరోజుకు మరియు కుమారుడు జగదీష్ సాయి పుట్టినరోజుకు హిందూపురం సత్య సాయి అనాధాశ్రమం పిల్లలందరికీ నూతన వస్త్రాలు అందిస్తున్నారు.

ఆస్తి పన్ను వసూళ్లలో సచివాలయ ఉద్యోగులు ప్రత్యేక శ్రద్ధ కనబరచాలి

- చిత్తశుద్ధితో పనిచేయండి - అసిస్టెంట్ కమిషనర్ మధుసూదన్ రెడ్డి

విశాలాంధ్ర-ధర్మవరం: ఆస్తి పన్ను విషయంలో సచివాలయ ఉద్యోగులైన అడ్మిన్ కార్యదర్శులు, ఆర్జైలు, ఆర్వోలు ప్రత్యేక శ్రద్ధను కనపరిచి, ఒక టీం వైజ్ గా వెళ్లి పనులను వసూలు చేయాలని అసిస్టెంట్ కమిషనర్ మధుసూదన్ రెడ్డి తెలిపారు. బుధవారం సచివాలయ ఉద్యోగులతో మున్సిపల్ కార్యాలయంలోని కమిషనర్ చాంబర్లో సమావేశాన్ని నిర్వహించి, పన్ను వసూలులో తీసుకోవలసిన జాగ్రత్తలు, సలహా, సూచనలను ఇవ్వడం జరిగింది. ఈనెల 30వ తేదీలోగా 2024బ25 సంవత్సరపు ఆస్తి పన్ను పూర్తి మొత్తంలో రెండు శాతం రాయితీ ఉంటుందని, ఈ విషయాన్ని పన్ను కట్టే వారికి తెలియజేయాలని తెలిపారు. ఆస్తిపన్ను విషయంలో నిర్లక్ష్యం లేకుండా, కచ్చితంగా విధులతో కూడినటువంటి బాధ్యతగా వసూలు చేయాలని తెలిపారు. ఈ పన్నులను మున్సిపల్ కార్యాలయం లోనూ, ఎస్బిఐ కాలనీలోని సచివాలయం, పార్థసారథి నగర్ సచివాలయం (ఎర్రగుంట దేవి నర్సింగ్ హోమ్ ఎదురుగా), ఆన్లైన్ ద్వారా కూడా కట్టించేలా చర్యలు చేపట్టాలని తెలిపారు. ఇప్పటివరకు ఎన్నికల పనులు ఉన్నందున, పన్నుల విషయంలో కొంత జాప్యం జరిగిందని, ఈ మాసాంతం లోపు అనుకున్న టార్గెట్ ను ప్రతి ఒక్కరూ పూర్తి చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ మేనేజర్, ఆర్వో.. ఆనంద్ పాల్గొన్నారు.

ధర్మవరంలో ఆర్టిఐ సమాచార హక్కు ప్రజా సంరక్షణ వేదిక కార్యాలయం...

విశాలాంధ్ర-ధర్మవరం: ప్రజలందరికీ న్యాయం చేసేందుకు బుధవారం పట్టణంలోని శ్రీదేవి టాకీస్ రోడ్డులో ఆర్టిఐ సమాచార హక్కు ప్రజా సంరక్షణ వేదిక కార్యాలయాన్ని ప్రారంభించామని జిల్లా గౌరవ అధ్యక్షులు ఈశ్వ రయ్య, జిల్లా అధ్యక్షులు శ్రీనివాసులు, ఉపాధ్యక్షులు గోపి, జిల్లా కోశాధికారి బీరే కృష్ణమూర్తి, జిల్లా కార్యదర్శి కొండప్ప తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సమాచార హక్కు చట్టంపై ప్రజలకు అవగాహన కల్పించడం, ప్రభుత్వ కార్యాలయాల్లో నెలకొన్న అవినీతిని అంతమొందించడానికి సమాచార హక్కు చట్టం ప్రజల చేతుల్లో వజ్రాయుధంగా దోహదపడుతుందని తెలిపారు. ఈ అవకాశాన్ని ప్రజలందరూ కూడా సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. ఆర్డీవో వెంకట శివరామిరెడ్డి, స్థానిక తాసిల్దార్ కార్యాలయంలో కూడా సమాచారం నిమిత్తం తెలిపారని తెలిపారు. జిల్లా సహాయ కార్యదర్శి నూర్ మొహమ్మద్ కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

ప్రభుత్వ క్రీడా మైదానంలో ఎల్ఈడి స్క్రీన్‌లో ముఖ్యమంత్రి ప్రమాణ స్వీకార వీక్షణ

విశాలాంధ్ర-ధర్మవరం: పట్టణంలోని ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాల క్రీడా మైదానంలో బుధవారం టిడిపి పార్టీ అధినేత, అధ్యక్షులు, నారా చంద్రబాబునాయుడు నాలుగవ సారి ముఖ్యమంత్రిగా ప్రమాణం స్వీకార మహోత్సవ వేడుకలను వీక్షించేందుకు ప్రజలు కొరకు ఎల్ఈడి స్క్రీన్ టిడిపి శ్రేణులు ఏర్పాటు చేశారు. వేలాదిమంది ఎల్ఈడి స్క్రీన్‌లో ప్రమాణ స్వీకారాన్ని వీక్షించారు. టిడిపి, జనసేన, బిజెపి ఉమ్మడి పార్టీల నాయకులు ఎన్డీఏ ప్రభుత్వ ప్రమాణ స్వీకారం ప్రజలు ఉద్యోగులు వీక్షించేలా తగు చర్యలు అధికారులు ప్రభుత్వ ఆదేశాల మేరకు చేపట్టడం జరిగింది. వేలాదిమంది నియోజకవర్గ ప్రజలు, అభిమానులు, ఎన్డీఏ విభాగం పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొని ఎమ్మెల్యే సత్య కుమార్ యాదవ్ ప్రమాణ స్వీకారోత్సవ సమయం రాగానే కేరింతలు, విజిల్లతో హోరెత్తించారు. ప్రమాణ స్వీకారోత్సవానికి మహిళలు స్క్రీన్ కు ముందు మంగళహారతులు ఇచ్చారు. జై చంద్రన్న, జై ఎన్డీఏ కూటమి, జై జనసేన, జై జై బిజెపి, భారత్ మాతాకీ జై అన్న నినాదాలు క్రీడా మైదానంలో మారుమోగాయి. నారా చంద్రబాబు నాయుడు, పవన్ కళ్యాణ్, సత్య కుమార్ యాదవుల ప్రమాణ స్వీకారోత్సవ వేడుకలు అత్యంత ఉత్సాహాన్ని పార్టీ శ్రేణుల్లో కలిగించాయి. ఎన్డీఏ కూటమి తరఫున సత్యకుమార్ యాదవ్ గెలుపు కొరకు కృషి చేసిన వారందరికీ ఇదొక మంచి అవకాశంగా, ఆనందభరితంగా ఉండిపోయి సాగింది. సత్యకుమార్ యాదవ్ 45 రోజుల్లోనే ఎమ్మెల్యే అభ్యర్థిగా ప్రచారం నిర్వహించి, అత్యధిక మెజార్టీతో ఎమ్మెల్యేగా గెలుపొంది, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల్లో మంచి మన్ననలు పొందిన సత్య కుమార్ యాదవ్ కి మంత్రివర్గంలో స్థానం రావడం పట్ల సంతోషాన్ని వ్యక్తం చేశారు.

మహిళలకు పట్టుచీరలు పంపిణీ

విశాలాంధ్ర-ధర్మవరం: ఆంధ్రప్రదేశ్ చరిత్రలో ఎన్నడూ లేని విధంగా నారా చంద్రబాబు నాయుడు నాలుగవసారి ముఖ్యమంత్రిగా పదవి చేపట్టడం, నూతనంగా ఏర్పడిన ఎన్డీఏ రాష్ట్ర ప్రభుత్వం, జనసేన నాయకులు పవన్ కళ్యాణ్ ప్రమాణ స్వీకారం, ధర్మవరం ఎమ్మెల్యే సత్యకుమార్ యాదవ్ ప్రమాణస్వీకారాన్ని పురస్కరించుకొని బిజెపి పట్టణ అధ్యక్షుడు, 13వ వార్డులో 100 మంది మహిళలకు దంపతుల చేతుల మీదుగా చీరలను పంపిణీ చేశారు. తొలుత కేక్ కట్ చేసి గెలుపొందిన వారందరికీ తన శుభాకాంక్షలు తెలియజేశారు. తదుపరి బాణ సంచాలు పేర్చి తన అభిమానాన్ని చాటుకొని సంబరాలను జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ ప్రధాన కార్యదర్శి రాప్తాటి రాము, మైనారిటీ మోర్చా పట్టణ కార్యదర్శి నూర్ భాషా, రషీద్ ఖాన్, బండ్లపల్లి రాజు, సిద్దయ్యగుట్ట హరి, నిరంజన్ కుమార్ యాదవ్, భాష, తలారి గణేష్ పాల్గొన్నారు.

'నీట్' ఫలితాలపై సమగ్ర విచారణ చేపట్టాలి

ఎస్‌యుఐ జిల్లా అధ్యక్షుడు ఇడపబత్తిని ప్రసాద్

విశాలాంధ్ర-ధర్మవరం: "నీట్"ఫలితాలపై సమగ్ర విచారణ చేపట్టాలని ఎస్ఎస్‌యుఐ జిల్లా అధ్యక్షులు ఈడపబత్తిని ప్రసాద్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా పట్టణంలోని ప్రభుత్వ ప్రైవేటు కళాశాల విద్యార్థులతో సంతకాల సేకరణ చేపట్టడం జరిగింది. అనంతరం వారు మాట్లాడుతూ 2024 నీట్ పరీక్ష ఫలితాల నిర్వహణ పై విద్యార్థులు, తల్లిదండ్రుల నుండి అనేక అనుమానాలు వారి వ్యక్తమవుతున్నాయని, పరీక్ష నిర్వహణ తీరుపై సమగ్ర విచారణ నిర్వహించి, విద్యార్థులందరికీ న్యాయం చేయాలని వారు ఏంటి పోయింది డిమాండ్ చేశారు. నీట్ పరీక్షల నిర్వహణ బాధ్యత చేపట్టిన ఎన్టిటిఎ (నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ) వ్యవహరించిన తీరుపై దేశవ్యాప్తంగా అనేక అనుమానాలు, అభ్యంతరాలు వ్యక్తం అవుతున్నాయన్నారు. పరీక్ష నిర్వహణ పై ప్రత్యేక దర్యాప్తు సంస్థలతో సమగ్ర న్యాయ విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు. నీట్ పరీక్ష ఫలితాలలో ఒకే పరీక్ష కేంద్రం ఉన్న, ఒకే సీరియల్ నెంబర్లతో కూడిన ఉన్న విద్యార్థులకు ర్యాంకులు రావడం ఎలా సాధ్యమైందని ప్రశ్నించారు. లక్షలాదిమంది విద్యార్థులు దీనిపై తీవ్రమైన అభ్యంతరాలు వ్యక్తం చేశారని తెలిపారు. దేశవ్యాప్తంగా సుమారు 24 లక్షల మందివిద్యార్థుల జీవితాలతో ముడిపడి ఉన్న అంశం కనుక నీట్ పరీక్ష నిర్వహణ ఎన్టిఎ (నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ) వ్యవహరించిన తీరుపై పూర్తిస్థాయి విచారణ చేపట్టి విద్యార్థులకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. దీనికి కేంద్ర ప్రభుత్వం పూర్తి బాధ్యత వహించాలని కోరారు. ఈ సమావేశంలో ఎన్ ఎస్ యు ఐ నాయకులు గణేష్, ఆదర్శ్ కుమార్, మహేష్, ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా అంతర్జాతీయ బాల కార్మిక వ్యవస్థ వ్యతిరేక దినోత్సవం

విశాలాంధ్ర-కదిరి: కదిరి రెడ్స్ సంస్థ,ఆంధ్రప్రదేశ్ ప్రో చైల్డ్ రైట్స్ అడ్వాకసి ఫౌండేషన్ ఆధ్వర్యంలో అంతర్జాతీయ బాల కార్మిక వ్యవస్థ నిర్మూలన దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. బుధవారం ఇరువురి సహకారంతో తయారు చేసిన పోస్టర్లను డిఎస్పి శ్రీలత ఆవిష్కరణ చేశారు. డీఎస్పీ శ్రీలత మాట్లాడుతూ చదువు కోవలసిన వయసులో బాలలతో పనిచేయించడం నేరమన్నారు. ఎవరైనా అలా పని చేయిస్తే వారి పైన చెర్యలు తీసుకుంటామని, తల్లి దండ్రులు తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలలో చేర్పించి పిల్లలను విద్యావంతులుగా తీర్చి దిదద్ది వారి బంగారు భవిష్యత్ భవిష్యత్ కు బాటలు వెయ్యాలని కోరారు. రెడ్స్ సంస్థ ఆర్డినేటర్ ఎల్లప్ప మాట్లాడుతూ పలక బలపం పట్టవలసిన చేతులతో ప్రమాధకరమైన పనులు చేయించడం నేరమన్నారు. కార్యక్రమంలో రెడ్స్ సిబ్బంది శారదా,మీనా కుమారి, శేషాద్రి, అనిత, రమ్య పాల్గొన్నారు.

ప్రజారంజక పరిపాలనకు శ్రీకారం

విశాలాంధ్ర -కదిరి: ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా తెదేపా జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడు నాలుగవసారి ప్రమాణ స్వీకార కార్యక్రమ సందర్భంగా టీడీపీ జనసేన, బిజెపి నాయకులు సంబరాలు చేసుకొన్నారు.కదిరి ఎమ్మెల్యే కందికుంట వెంకట ప్రసాద్ ఆధ్వర్యంలో అంబేద్కర్ కూడలి వద్ద ఎల్ఈడి స్క్రీన్ పై ప్రమాణ స్వీకార దృశ్యాలను తిలకిస్తూ టపాసులు పేల్చి స్వీట్లు పంచుకున్నారు చేసుకున్నారు. అనంతరం టిడిపి నాయకులు మాట్లాడుతూ వైకాపా రాక్షస పాలనకు చరమగీతం పాడి ప్రజలు ఎన్డీఏ కూటమిని ఆశీర్వదించారన్నారు. గత ఎన్నికలలో 151 స్థానాలు ఇచ్చిన ప్రజలను వైకాపా ప్రభుత్వం గడచిన ఐదేళ్లు నిలువునా మోసగించింద న్నారు. అభివృద్ధిని విస్మరించిన వైకాపాకు తగిన సమయంలో ప్రజలు ఓటుతో గుణపాఠం చెప్పారన్నారు. అధికార గర్వంతో వై నాట్ 175 అన్న వైకాపాను ప్రజలు 11 స్థానాలకే పరిమితం చేశారన్నారు. గతంలో ఎన్నడూ కనీ, విని ఎరుగని రీతిలో ప్రజలు ఎన్డీఏ కూటమికి, ముఖ్యంగా తెలుగుదేశం పార్టీకి 135 స్థానాలు ఇచ్చి అనుభవిజ్ఞుడైన చంద్రబాబు నాయుడుని ఆశీర్వదించారన్నారు. రాష్ట్ర అభివృద్ధి, ప్రజా సంక్షేమమే లక్ష్యంగా ఆలోచన చేసే నిరంతర ప్రజా శ్రామికుడు నారా చంద్రబాబు నాయుడు అన్నారు.ముఖ్యమంత్రిగా నాలుగవసారి ప్రమాణస్వీకారం చేస్తున్న ఆయనకు నియోజకవర్గం తరుపున శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు డైమండ్ ఇర్ఫాన్, రమణమ్మ, చంద్రశేఖర్, ఖాదర్ బాషా పెద్ద ఎత్తున మహిళలు పాల్గొన్నారు.

రాజకీయ చరిత్రను తిరిగి రాసిన ధర్మవరం ఎమ్మెల్యే సత్య కుమార్ యాదవ్

విశాలాంధ్ర-ధర్మవరం : ఆంధ్రప్రదేశ్ రాజకీయ చరిత్రను తిరిగి రాసిన ధర్మవరం ఎమ్మెల్యే సత్య కుమార్ యాదవ్‌కే దక్కింది. ఎన్డీఏ అభ్యర్థిగా శ్రీ సత్య సాయి జిల్లా ధర్మవరం నియోజకవర్గంలో 40 రోజుల్లోనే ఎమ్మెల్యే అభ్యర్థిగా నిలబడి, అసాధారణ ప్రచారాన్ని కొనసాగించి, అధిక మెజార్టీతో ఎమ్మెల్యేగా గెలుపొంది, మంత్రివర్గంలో స్థానాన్ని కైవసం చేసుకున్నారు సత్య కుమార్ యాదవ్. చరిత్ర తిరిగి చూస్తే 1955లో పి.రామాచారి, 1967లో పి. వెంకటేష్, తిరిగి 2024లో సత్య కుమార్ యాదవ్‌గా చెప్పుకోవచ్చు. రాష్ట్ర చరిత్రతో పాటు నియోజకవర్గ చరిత్రను కూడా శాసనసభ్యులు, మంత్రి సత్య కుమార్ యాదవ్ తిరిగి రాశారు అని బాహాటంగా చెప్పవచ్చు. ఏపీలో ధర్మవరం నియోజకవర్గం 1955లో ఏర్పడింది. ఏర్పడిన తర్వాత ఇద్దరు మాత్రమే బీసీ కులానికి చెందిన వ్యక్తులు నియోజకవర్గానికి శాసనసభ్యులు కావడం జరిగింది. ఆ తర్వాత అగ్రవర్ణ కులాల వ్యక్తులు రాజ్యమేలుతూ వచ్చారు. 2024లో ఎన్డీఏ కూటమి అభ్యర్థి సత్యకుమార్ వెనుకబడిన వర్గానికి చెందిన వ్యక్తి అని నియోజకవర్గ ప్రజలు పార్టీలకు అతీతంగా సత్యకుమారి యాదవులు అత్యధిక మెజార్టీతో ఎమ్మెల్యేగా ఎన్నుకున్నారు. 40 రోజుల్లోనే నియోజకవర్గ ప్రజలను తన వాక్చాతుర్యంతో ప్రజలను ఆకట్టుకొని, ప్రజల హృదయాలలో గూడు కట్టుకున్నారు. ఎన్డీఏ కూటమిలో భాగంగా తెలుగుదేశం పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి పరిటాల శ్రీరామ్, జనసేన పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చిలకం మధుసూదన్ రెడ్డిలు కలసి సత్య కుమార్ యాదవుకు మద్దతు పలికి, కిందిస్థాయి నాయకులు, కార్యకర్తలు అందరూ కలిసి సత్యకుమార్ యాదవ్ను ఎమ్మెల్యేగా గెలుపొందేటట్లు విశేష కృషి చేశారు. ధర్మారంలో సంవత్సరాలు గడిచిన ఇంతవరకు బిజెపి జెండా ఎగరలేదు. అలాంటిది ఎన్డీఏ అభ్యర్థిగా సత్య కుమార్ యాదవ్ నేడు బిజెపి జెండా ఎగురవేయడమే కాకుండా ఎమ్మెల్యేగా మంత్రిగా బుధవారం ప్రమాణ స్వీకారం చేయడం నిజంగా గర్వించదగ్గ విషయం. ధర్మవరం నియోజకవర్గం రూపురేఖలను మార్చడమే కాక అభివృద్ధి చేపడుతారని , సత్య కుమార్ యాదవ్ అభివృద్ధి చేస్తాడని ప్రజలు నమ్ముతున్నారు.

నీట్ పరీక్షపై సిట్టింగ్ జడ్జితో విచారణ చేయించాలి...

విశాలాంధ్ర-గుడిబండ: ఎన్ఎస్‌యుఐ జిల్లా ప్రధాన కార్యదర్శి నవీన్ మాట్లాడుతూ ఎన్.టీ.ఏ విడుదల చేసిన నీట్ ఫలితాలలో దేశవ్యాప్తంగా 67 మంది విద్యార్థులకు 720 మార్కులు రావడం అందులో దాదాపు 6 గురు విద్యార్థులు హర్యానా లోని ఓకే పరీక్ష కేంద్రంకి సంభందించిన వారు కావడం అనేక అనుమానాలు రేకెత్తిస్తున్నయన్నారు. కావున కేంద్ర ప్రభుత్వం దీనిపై బాధ్యత వహించి నీట్ పరీక్ష ఫలితాలని వెంటనే రద్దు చేసి అదేవిధంగా అడ్మిషన్లు తెరవక ముందే మళ్లీ నీట్ పరీక్షను నిర్వహించి మెడికల్ విద్యార్థులకు న్యాయం చేయాలని ఎన్.ఎస్.యు.ఐ నాయకులు నవీన్ డిమాండ్ చేసారు.అదే విధంగా ఎన్.టి.ఎ విడుదల చేసిన ఫలితాలు పేపర్ లీకేజీ మీద దాదాపు 9 పిటిషన్లు ధాకలు అయినప్పటికి సుప్రీం కోర్టు వారు ఇచ్చిన తీర్పును ఖండిస్తు, ఎన్.ఈ.ఈ.టి పలితాల పట్ల ప్రజల్లో వున్న వ్యతిరేఖతని కేంద్ర ప్రభుత్వం మరియు సుప్రీం కోర్టు కు సాటి చెప్పడానికి సంతకాల సేకరణ చేపట్టడం జరిగింది.ఇప్పటికి కేంద్ర ప్రభుత్వం స్పందించక పోతే మెడికల్ విద్యార్థులకు న్యాయం జరిగే వరకు ఎన్.ఎస్.యు.ఐ అండగా నిలిచి రాబోయే రోజుల్లో పెద్ద యెత్తున ఆందోళన కార్యక్రమాలకి శ్రీకారం చూడతాం అని ఎన్.ఏస్.యు.టి నాయుకులు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎన్.ఏస్.యు.టి జిల్లా ప్రదాన కార్యదర్శి నవీన్‌కుమార్ జిల్లా నాయకులు సాకే ఉపేంద్ర, విష్ణు, నందకుమార్,ఓబుల్రాజు, బరుగుడ్ల సిరిదీప్ తదితర నాయకులు పాల్గొన్నారు.

ఎన్టీఆర్ అన్నా కాంటీన్ పునః ప్రారంభం

విశాలాంధ్ర-పెనుకొండ: పేనుకొండ తెలుగుదేశం పార్టీ కార్యాలయం నందు బుధవారం ప్రభుత్వం తీసేసిన ఎన్టీఆర్ అన్నా కాంటీన్ గొప్ప సంకల్పాన్ని కొనసాగించాలని , పేదవారికి పట్టెడన్నం పెట్టాలనే ఆశయం తో స్వర్గీయ ఎన్టీఆర్ స్ఫూర్తితో, విజినరీ లీడర్ ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు మార్గదర్శనం తో పెనుకొండ లో మంత్రి సవితమ్మ పెనుకొండ పట్టణం నందు ఎన్టీఆర్ అన్నా కాంటీన్ ని ప్రారంభించి ఎంతో మందికి మధ్యాహ్నం భోజనం అందిస్తూ వస్తున్నది . మొన్న సార్వత్రిక ఎన్నికల కోడ్ సమయానికి 365 రోజులు పూర్తీ చేసుకోగా తిరిగి నేడు 366 రోజు అన్నా క్యాంటీన్ ను మంత్రి ఆదేశంతో తిరిగి ప్రారభించరు, ఈ కార్యక్రమంలో శ్రీరామ్ యాదవ్, నారాయణస్వామి, బిజెపి నాయకులు రామకృష్ణ ముత్యాలమ్మ రామాంజనేయులు, జనసేన నాయకులు, తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

ప్రైవేటు పాఠశాలలపై చర్యలు తీసుకోండి

విశాలాంధ్ర-కొత్తచెరువు: నిబంధనలకు విరుద్ధంగా కొనసాగిస్తున్న కార్పొరేటు ప్రైవేటు పాఠశాలలపై చర్యలు తీసుకోవాలని ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షుడు పవన్, కార్యదర్శి చంద్రశేఖర్ రెడ్డి తెలిపారు. బుధవారం కొత్తచెరువులోనే డీఈఓ కార్యాలయంలో డీఈఓ మీనాక్షికి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ ప్రైవేటు విద్యాసంస్థలు ఇక్కడ నిర్వహిస్తున్నారని, అక్కడ పిల్లలకు కనీస సౌకర్యాలు కూడా లేవన్నారు. వేలాది రూపాయలు ఫీజులు వసూళ్లు చేస్తున్నారు. కానీ అక్కడ సౌకర్యాలు కల్పించడంలో విఫలమవుతున్నారన్నారు. వ్యాపారమే ధ్యేయంగా విద్యాసంస్థలు యాజమాన్యాలు నడుపుతున్నాయి అన్నారు. పుస్తకాల పేరట వేలకు వేలు డబ్బులు తల్లిదండ్రుల నుండి వసూళ్లకు పాల్పడుతున్నారు అన్నారు. కావున విద్యాశాఖ అధికారులు వాటిలో తనిఖీలు నిర్వహించి వాటి గుర్తింపు లను రద్దు చేయాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు మహేంద్ర,నాయకులు పవన్, నవీన్, సురేంద్ర, గణేష్, తదితరులు పాల్గొన్నారు.

బీజేపీ కార్యాలయంలో సంబరాలు

విశాలాంధ్ర-ధర్మవరం: ధర్మవరం నియోజకవర్గం ఎమ్మెల్యేగా గెలుపు, అతి తక్కువ రోజుల్లోనే రాష్ట్ర మంత్రివర్గంలో చోటు చేసుకోవడం, ప్రమాణ స్వీకారం చేయడం పట్ల పట్టణంలోని బిజెపి కార్యాలయంలో బిజెపి టిడిపి, టిడిపి, జనసేన శ్రేణులు సంబరాలను నిర్వహించుకున్నారు. అసెంబ్లీ కన్వీనర్ గోపాల్ రెడ్డి, కో కన్వీనర్ చట్ట నారాయణస్వామి, పుట్లూరు నరసింహులు, శంకర్ చంద్ర తదితరులు నినాదాలు చేసుకుంటూ స్వీట్లు పంచుకొంటూ సంబరాలు నిర్వహించారు. పట్టణంలోని సాలే వీధిలో అంబా భవాని దేవాలయంలో స్వకుల సాలే సమాజ సభ్యులైన సరోదే కృష్ణమూర్తి, భుజంగరావు, డిజైనర్ నాగరాజు, లక్ష్మణరావు, శివశంకర్, జయప్రకాష్, షరోదే లక్ష్మీనారాయణ తదితరులు ప్రమాణ స్వీకారం చేసిన సత్యకుమారు తరఫున ప్రత్యేక పూజలు నిర్వహించారు. 38, 39 వార్డు ప్రజలతో జిల్లా ఉపాధ్యక్షులు జింక చంద్రశేఖర్ ఆధ్వర్యంలో బీజేపీ నాయకులు కార్యకర్తలు టపాసులు కాల్చి, మిఠాయిలను పంచుకొని, ఆనంద ఉత్సవాలను జరుపుకున్నారు. జింక చంద్రశేఖర్ మాట్లాడుతూ అనతి కాలంలోనే ధర్మవరం నియోజకవర్గ ప్రజల అభిమానాన్ని సత్య కుమార్ యాదవ్ చురగున్నారని, రాష్ట్ర మంత్రివర్గంలో నియమూర్తులు కావడం అర్శించదగ్గ విషయం అని తెలిపారు. కార్యక్రమంలో అసెంబ్లీ కన్వీనర్ గోపాల్ రెడ్డి, గుండా పుల్లయ్య, జింక రామ్ శేఖర్, గట్టు నాగరాజు, ముత్యాలు, శివ పాల్గొన్నారు.

చంద్రబాబు ప్రమాణ స్వీకారంతో అంబరాన్నంటిన సంబరాలు

ఒక పక్క ప్రమాణ స్వీకారం... మరోపక్క డిజే సౌండ్ ఆర్కెస్ట్రా అదుర్స్

మంత్రిగా ఏస్.సవిత ప్రమాణ స్వీకారం

విశాలాంధ్ర-గోరంట్ల: రాష్ట్ర ముఖ్యమంత్రిగా నారా చంద్రబాబు నాయుడు మరియు పెనుగొండ నియోజకవర్గ ఎమ్మెల్యే సవితమ్మ రాష్ట్ర మంత్రిగా ప్రమాణ స్వీకారం కార్యక్రమాన్ని వీక్షించేందుకు గోరంట్ల మండల తెలుగుదేశం పార్టీ మైనార్టీ యువ నాయకుడు ఉమర్ ఖాన్ ఆధ్వర్యంలో బస్టాండ్ సర్కిల్‌లో ఎల్ఈడి స్క్రీన్ ఏర్పాట్లు చేశారు. సమాజ సేవకుడు టిడిపి ముస్లిం యువ నేత ఉమర్ ఆధ్వర్యంలో ఎల్ఈడి స్క్రీన్‌లతోపాటు డీజే సౌండ్ తో నిర్వహించిన ప్రత్యేక సాంస్కృతిక కార్యక్రమాలు పట్టణ వాసులను ఎంతగానో ఆకట్టుకున్నాయి, ఈ కార్యక్రమాలకు తెలుగుదేశం పార్టీ యువ నాయకులు మాజీ ఎంపీటీసీ నిమ్మల యువ శేఖర్ ముఖ్య అతిధి గా హాజరయ్యారు. టిడిపి పార్లమెంట్ కార్యదర్శి కొత్తపల్లి దేవా నరసింహులు, పార్లమెంట్ మైనార్టీ సెల్ కార్యదర్శి అజ్మతుల్లా, మల్లాపల్లి ఫిరోజ్ బాషా, జనసేన మండల అధ్యక్షులు సంతోష్ కుమార్, నియోజకవర్గ నాయకులు వెంకటేష్, బిజెపి నాయకురాలు రామా పావని రాయల్, వృషభ దేవుడు , చాంద్ బాషా,జబీవుల్లా, అమనుల్లా, మహబూబ్ బాషా, రఫీక్ ,ఎస్ వి. నారాయణ, తిప్పరాసు పల్లి రాజా,టైలర్ లక్ష్మీ నరసింహాలు తదితరులు ఈ వేడుకల్లో పాల్గొన్నారు. స్థానిక ఎమ్మెల్యే సవితమ్మ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మంత్రిగా ప్రమాణ స్వీకారం చేసిన సందర్భంగా విజయోత్సవ కార్యక్రమంలో భాగంగా ప్రత్యేకంగా తయారుచేసిన కేకును ఉమర్‌ఖాన్ పార్టీ పెద్దల సమక్షంలో కట్ చేసి వేడుకలు నిర్వహించారు.

విశాలాంధ్ర-పుట్టపర్తి : ముఖ్యమంత్రిగా చంద్రబాబుతో పాటు నూతనంగా ఎన్నికైన మంత్రులు ప్రమాణ స్వీకారం చేసిన సందర్భంగా పట్టణంలో టిడిపి శ్రేణుల సంబరాలు అంబరాన్ని అంటాయి. బుధవారం హనుమాన్ సర్కిల్‌లో ఎల్ఈడి తెరపై ప్రమాణ స్వీకారం ను ప్రత్యక్షంగా ప్రచారం చేయడంతో వందలాదిమంది ఆ సన్నివేశాలను తిలకించారు. ముఖ్యమంత్రిగా చంద్రబాబు ప్రమాణ స్వీకారం చేపట్టినప్పుడు ఈలలు, కేకలతో యువత కదం తొక్కారు. 100 మీటర్ల పొడుగునా వాన సంఖ్య కాల్చి తమ ఆనందం వ్యక్తం చేశారు. యువత నృత్యాలు చేశారు.

మనస్తాపంతో వైసీపీ కార్యకర్త ఆత్మహత్య



విశాలాంధ్ర-గుడిబండ: మండలంలోని నందలపల్లి గ్రామానికి చెందిన హనుమంతరాయప్ప ఇటీవల జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో వైసీపీ సాను భూతిపరుడుగా ఉంటూ పార్టీ గెలుపు కోసం పని పనిచేశాడని కానీ ఎన్నికల్లో వైఎస్ఆర్సిపి ఓటమి చెందడంతో మనస్థాపానికి గురి అయ్యి గ్రామ సమీపంలోని చింత చెట్టుకు ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకున్నట్లు కుటుంబ సభ్యులు గుడిబండ పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేసినట్లు హెడ్ కానిస్టేబుల్ వెంకటేషులు, కానిస్టేబుల్ రఫిక్, మహమ్మద్ తెలిపారు. మృతదేహాన్ని పంచనామాల కోసం మడకశిర ప్రభుత్వానికి తరలించి కేసు నమోదు చేసినట్లు తెలిపారు. మృతునికి భార్య ఒక కొడుకు ఇద్దరు కుమార్తెలు ఉన్నారు.

మరిన్ని వార్తలు E-PAPERలో

విశాలాంధ్ర అనంతపురం/సత్యసాయి
www.visalaandra.com
కర్నూలు, గురువారం 13, జూన్ 2024

గ్యాస్ వినియోగదారులు ఈకేవైసీ చేయించుకోవాలి

విశాలాంధ్ర-పుట్టపర్తి : జిల్లాలోని గ్యాస్ వినియోగ దారులు ఆయా గ్యాస్ నిర్వాహకుల కార్యాలయంలో తప్పనిసరిగా ఈ కేవైసీ చేయించుకోవాలని జిల్లా గ్యాస్ ఏజెన్సీ అసోసియేట్ పి.వి. రాజీవ్ తెలిపారు. బుధవారం ఆయన ప్రకటన విడుదల చేస్తూ ఈ కేవైసీ చేయించుకున్న వారు మాత్రమే గ్యాస్ ప్రమాదంలో బీమా వర్తిస్తుంది అన్నారు. ముఖ్యంగా గ్యాస్ వినియోగదారులు బాడుగ ఇళ్లలో ఉన్నవారు ఇతర ఇళ్లలోకి మారి ఉంటారని ,కొందరి ఫోన్ నెంబర్లు కూడా మారి ఉంటాయన్నారు. వారి అడ్రస్సుకు సంబంధించి ఈ కేవైసీ లో సక్రమంగా నమోదు చేయడానికి అవకాశం ఉంటుందన్నారు. అంతేకాక కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు గ్యాస్ కు సంబంధించి ఇచ్చే ప్రయోజనాలు పొందడానికి అవకాశం ఉంటుందన్నారు .గ్యాస్ పుస్తకం, ఆధార్ కార్డు నకలు, ఫోన్ నెంబర్ ఆయా గ్యాస్ నిర్వాహకుల కార్యాలయాలకు వెళితే వేలిముద్రలు వేయించుకొని నమోదు చేస్తారన్నారు. గ్యాస్ పుస్తకం ఎవరు పేరుతో ఉంటుందో వారే ఈకేవైసీ నమోదుకు వెళ్లాలన్నారు.

ఆనందం.. ఆనందమాయె..

- గోరంట్లలో కూటమి నేతల ప్రమాణ స్వీకారం ప్రోగ్రాం లైవ్,
- హాజరైన మాజీ సర్పంచ్ నిమ్మల చంద్రశేఖర్, టీడీపీ శ్రేణులు

విశాలాంధ్ర-గోరంట్ల: తెలుగుదేశం పార్టీ అధినేత చంద్రాబునాడు ముఖ్యమంత్రిగా, జనసేన పార్టీ అధినేత పవన్‌కల్యాన్ ప్రమాణ స్వీకార కార్యక్రమాల ప్రసారాలను ఎల్ఈడి స్క్రీన్ ద్వారా ప్రజలు తిలకించేలా ప్రత్యేకంగా ఏర్పాట్లు చేశారు, తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు గోరంట్ల మేజర్ పంచాయతీ వార్డు మెంబర్, దేవాంగం ఆగిశం లక్ష్మి నాగరాజు ఆధ్వర్యంలో ముఖ్యమంత్రిగా నారా చంద్రబాబు నాయుడు మరియు రాష్ట్ర మంత్రులు ఎన్డీయే కూటమి సభ్యులు ప్రమాణ స్వీకారం చేస్తున్న సందర్భంగా సంబరాలు నిర్వహించారు, ఈ సందర్భంగా ఈ కార్యక్రమాలకు మాజీ ఎంపీ నిమ్మల కిష్టప్ప సోదరులు గోరంట్ల పంచాయతీ మాజీ సర్పంచ్ నిమ్మల చంద్రశేఖర్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా పట్టణంలోని చంద్రశేఖర్ థియేటర్ కాంప్లెక్స్ ఎదురుగా ఎల్ఈడి స్క్రీన్‌పై చంద్రబాబు ప్రమాణ స్వీకార కార్యక్రమాలు లైవ్ లో ఏర్పాటు చేశారు.

ఈ కార్యక్రమంలో తిలకించేందుకు పెద్ద ఎత్తున తెలుగుదేశం పార్టీ జనసేన భారతీయ జనతా పార్టీ శ్రేణులు తరలివచ్చి సంబరాల్లో పాల్గొన్నారు. ఇందులో భాగంగా ప్రత్యేకంగా తయారుచేసిన కేకును కట్ చేసి వేడుకలు నిర్వహించారు. చంద్రబాబు నాయుడు రమణ స్వీకార కార్యక్రమాలను పురస్కరించుకొని టిడిపి నాయకులు ఆగిశం నాగరాజు పట్టణంలోని ఆంజనేయస్వామి కాలనీ మోహన్ రావు కాలనీ, చౌడేశ్వరి కాలనీ, హరిజనవాడ ,వినాయక నగర్ , శివాలయం కాలనీ, రాజీవ్ కాలనీ షిరిడి సాయి కాలనీ వంటి అనేక ప్రాంతాల్లో బాణాసంచా, సంబరాలు నిర్వహించారు, ఈ కార్యక్రమంలో మరెడ్డి పల్లి నరసింహులు, పెట్రోల్ బంక్ హంపయ్య, రెడ్డప్ప, బండ మహేష్ , నిమ్మల ఫణి కుమార్ ,కర్ణ సోము సురేష్, గుంటిపల్లి చంద్ర, పూడ గుండ్లపల్లి సాయి, ముని కుమార్, కసిరెడ్డిపల్లి గంగాధర, డీజే ముని తదితరులు పాల్గొన్నారు.

చంద్రబాబు ప్రమాణ స్వీకారంతో ఉచితంగా ఆటో నడిపిన ఆటోవాలా

విశాలాంధ్ర-పుట్టపర్తి : రాష్ట్ర ముఖ్యమంత్రిగా చంద్రబాబు నాయుడు నాలుగవసారి ప్రమాణస్వీకారం చేసిన నేపథ్యంలో ఆయన ఒక అభిమాని ఆటో కార్మికుడు చిన్న కుల్లాయప్ప ఉచితంగా ఆటో నడిపి తన అభిమానం చాటుకున్నాడు. బుధవారం పుట్టపర్తి బస్టాండులో చార్జీలు ఉండవు ఉచితంగా మామిళ్ల కుంట క్రాస్ లో ఉన్న సత్యసాయి రైల్వే స్టేషన్ కు ఆటో నడిపాడు .ప్రయాణికులను స్వయంగా పిలిచి ఆటోలు ఎక్కించుకొని రైల్వే స్టేషన్ కు రోజంతా నడిపాడు .ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఐదేళ్లు రాష్ట్రానికి పట్టిన దరిద్రం తొలగిపోయింది అన్నారు. రాష్ట్రం అన్ని విధాలా నష్టపోయింది అన్నారు.తిరిగి రాష్ట్రం అభివృద్ధి బాట పట్టాలంటే చంద్రబాబుతోనే సాధ్యమన్నారు. పుట్టపర్తిలో టిడిపి అభ్యర్థి గెలవాలని ముఖ్యమంత్రి చంద్రబాబు తిరిగి గద్దె నెక్కాలని తన కోరిక తీరిందన్నారు. చంద్రబాబుపై అభిమానంతో తాను ఈరోజు ప్రయాణికులకు ఉచితంగా తీసుకెళ్తూ అభిమానాన్ని ఈ రూపంలో తీర్చుకున్నానని ఆనందం వ్యక్తం చేశారు.

ఇక చంద్రబాబు శకం మొదలైంది

ముదిగుబ్బలో అంబరాన్ని అంటిన సంబరాలు

విశాలాంధ్ర-ముదిగుబ్బ : రాష్ట్ర అభివృద్ధి కోసం ఇకనుండి చంద్రబాబు నాయుడు శకం మొదలైందని టిడిపి బిజెపి జనసేన నాయకులు పేర్కొన్నారు. చంద్రబాబు నాయుడు ముఖ్య మంత్రిగా ప్రమాణం చేస్తున్న సందర్భంగా బుధవారం ముది గుబ్బలో భారీ ఎత్తున సంబరాలు జరిగాయి. స్థానిక అంబేద్కర్ సర్కిల్ నుండి గ్రామంలో ర్యాలీ చేపట్టారు. అనంతరం ఎన్టీఆర్ విగ్రహానికి పాలాభిషేకం చేసి బాణసంచా కాల్చి సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా యువకులు నృత్యాలు చేస్తూ నినాదాలు చేస్తూ ఆనందం పంచుకున్నారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ రాష్ట్రం అని రంగాల్లో అభివృద్ధి చెందాలంటే అది కేవలం చంద్రబాబు నాయుడు తోనే సాధ్యమని, గత ఐదేళ్లుగా కష్టాల్లో ఉన్న రాష్ట్రం ఇకపై అభివృద్ధి బాటలో దూసుకెళ్తుందని వారు చెప్పారు. ధర్మవరం ఎమ్మెల్యే సత్య కుమార్ రాష్ట్ర మంత్రిగా ప్రమాణ స్వీకారం చేయడం హర్షనీయమన్నారు. రాష్ట్ర మంత్రివర్యులు సత్య కుమార్ యాదవ్, పరిటాల శ్రీరామ్ ల నాయకత్వంలో తామంతా పనిచేస్తామని హామీ ఇచ్చారు. టిడిపి, బిజెపి, జనసేన పార్టీల ఆధ్వర్యంలో ఏర్పడిన కొత్త ప్రభుత్వం రాష్ట్రాన్ని అభివృద్ధి చేసే బాధ్యత తీసుకుందన్నారు. ఈ కార్యక్రమంలో ధర్మవరం తెలుగు ప్రొఫెషనల్స్ వింగ్ అధ్యక్షుడు మోపూరి ఆశిష్ కుమార్ ,తెలుగు యువత అధ్యక్షుడు సోమల వినోద్ బాబు ,అన్నమనేని చరణ్ ,కోట్ల మనోజ్ (బాబీ),గడ్డం ఓబిరెడ్డి, జనసేన మండల అధ్యక్షుడు జయప్ప, టీడీపీ మైనారిటీ మండల అధ్యక్షుడు అమీర్, మైనారిటీ నాయకులు షరీఫ్, షబ్బీర్, మరియు కార్యకర్తలు పాల్గొన్నారు.

రైతు భరోసా కేంద్రం తనిఖీ చేసిన ఏఓ

విశాలాంధ్ర-అగళి : మండల పరిధిలోని హెచ్ది హళ్లి రైతు భరోసా కేంద్రాన్ని మండల వ్యవసాయ అధికారి శేఖర్ నాయక ఆకస్మికంగా తనిఖీ చేశారు. ప్రభుత్వం సబ్సిడీ ధరలతో కంది విత్త నాలను సరఫరా చేస్తుందని కావున రైతులు ఈ సదవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు.వేరుశనగ విత్తనాలను రైతులు మంచి అదును లోనే విత్తుకోవాలని సూచించారు. అరకొర పదునులో విత్తనాలు విత్తితే సరిగా మొలకేత్తవన్నారు.

లేపాక్షిలో అన్నదానం చేసిన మాజీ సర్పంచ్ అంజనప్ప ...

విశాలాంధ్ర-లేపాక్షి : నారా చంద్రబాబు నాయుడు నాలుగవసారి రాష్ట్ర ముఖ్యమంత్రిగాప్రమాణ స్వీకారం చేసిన సందర్భంగా లేపాక్షి బస్టాండ్ ఆవరణం లోమాజీ సర్పంచ్ అంజినప్ప కుటుంబ సభ్యులు జయరామప్ప , ఆదినారాయణ తోపాటు తెలుగుదేశం నాయకుల పెద్ద ఎత్తున అన్నదానం నిర్వహించారు. బుధవారం ఉదయం ముఖ్యమంత్రిగా ప్రమాణస్వీకారం చేస్తున్న చంద్రబాబు నాయుడుకి అభినందనలు తెలియజేస్తూ బస్టాండ్ ఆవరణంలోని ఎన్టీఆర్ విగ్రహానికి పూలమానులు వేసి ఘనంగా నివాళులర్పించారు. కేక్ కట్ చేసి మిఠాయిలు పంచుకున్నారు.అనంతరం పటాసులు పేల్చి ఆనందం వ్యక్తం చేశారు. ఈసందర్భంగా తెలుగు దేశం నాయకులు మాట్లాడుతూరాష్ట్రం అభివృద్ధి బాటలో పయనించడమే కాకుండా ప్రత్యేకంగా సంక్షేమానికి కూడా పెద్దపీట వేస్తారని హంద్రీనీవా ద్వారా ప్రతి చెరువుకు నీళ్లు అందించే బాధ్యత తీసుకుంటారన్నారు. హిందూపురంలో బాలకృష్ణ మూడవసారి గెలవడం పుర ప్రజలకు నందమూరి కుటుంబంపై ఉన్న అభిమానం పొంగిపొర్లింది. ఈ కార్యక్రమంలో సిటి ఆంజనేయులు, వెచ్చం రవీంద్రనాథ్, డైరీ శ్రీరాములు , చిన్న ఓబన్న , జనసేన కన్వీనర్ బాలాజీ, యన్ బి కే మూర్తి, అనిల్ ,ధనుంజయరెడ్డి,బాలు,బావన్న,సత్తి తెలుగుదేశం నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

హోరెత్తిన కూటమి నేతల సంబరాలు

విశాలాంధ్ర-చిలమత్తూరు రూరల్: మండల కేంద్రంలో రాష్ట్ర ముఖ్యమంత్రిగా చంద్రబాబు నాయుడు ప్రమాణ స్వీకారోత్సవం సందర్భంగా గ్రామంలో కనీవినీ ఎరుగని రీతిలో బుధవారం ఘనంగా టీడిపి శ్రేణులు సంబరాలు చేసుకున్నారు. మండల్ వ్యాప్తంగా అన్ని గ్రామాల నుండి తెలుగుదేశం, జనసేన, బిజెపి కార్యకర్తలు అందరూ వేలాదిగా తరలివచ్చి కీర్తిశేషులు ఎన్టీఆర్ విగ్రహానికి పాలాభిషేకం చేసి కేక్ కట్ చేసి స్వీట్లు పంచి సంఘీభావం తెలపడం జరిగింది. వచ్చిన వారందరికీ బస్టాండ్ ఆవరణంలో చంద్రబాబు పవన్ కళ్యాణ్ తదితరులు ప్రమాణస్వీకారం సందర్భంగా ప్రత్యక్ష ప్రసారం వీక్షించేందుకు ఏర్పాట్లు చేశారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు కార్యకర్తలు పాల్గొని ప్రమాణస్వీకారం చేయుచున్న కూటమి నాయకులందరికీ శుభాకాంక్షలు తెలియజేసినారు. ఈ కార్యక్రమంలో తెలుగు దేశం నాయకులైన నాగరాజు యాదవ్, లక్ష్మీనారాయణ యాదవ్, క్రేన్ మల్లికార్జున, గంగప్ప, భయపరెడ్డి, ఉప్పర శ్రీనివాసులు, గాజుల నాగరాజు, జనసేన పార్టీ నాయకులైన చిన్న ప్రవీణ్, రమణ, అగ్గి శ్రీనివాసులు, బిజెపి నాయకులు హరినాథ్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

ఎన్టీఆర్ విగ్రహానికి భారీ గజమాల చంద్రబాబు ఫొటోకు పాలాభిషేకం

విశాలాంధ్ర-పెనుకొండ : పెనుకొండ పట్టణంలో బుధవారం తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడు 4వసారి ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేస్తున్నందున, అలాగే పెనుకొండ ఎమ్మెల్యే సవితమ్మను రాష్ట్ర మంత్రివర్గంలో చోటు దక్కడంతో ప్రమాణ స్వీకారం చేస్తున్నందున పట్టణంలో ఎన్టీఆర్ విగ్రహానికి తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు తెలుగుదేశం పార్టీ నాయకుడు బాబయ్య ఎన్టీఆర్ విగ్రహానికి గజమాల వేశారు అలాగే చంద్రబాబు చిత్రపటానికి శ్రీరామ్ యాదవ్ ఆధ్వర్యంలో పాలాభిషేకాన్ని చేశారు చంద్రబాబు నాయకత్వం వర్ధిల్లాలని సవితమ్మ నాయకత్వం వర్ధిల్లాలని నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున కార్యకర్తలు పాల్గొన్నారు.

గుడిబండలో..

విశాలాంధ్ర-గుడిబండ: తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడు ప్రమాణ స్వీకారం సందర్భంగా గుడిబండ మండలంలో తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు సంబరాలు జరుపుకున్నారు. ఈ క్రమంలో మండల కేంద్రంలో లాయర్ శివకుమార్ ఆధ్వర్యంలో స్వీట్లు పంచి ఆనందం వ్యక్తం చేశారు. అలాగే ఫళారం కొంకలు తదితర గ్రామాలలో నారా చంద్రబాబు నాయుడు చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో లాయర్ శివకుమార్, సాబు, రుద్రముని, నాగ, రాము, మరిసిద్ధప్ప, విరూపాక్షప్ప, భోడ, హనుమప్ప, కొంకల్లు సి.నాగరాజు, రామాంజనేయులు తదితర తెలుగుదేశం,జనసేన, బిజెపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

అమడగూరులో..

విశాలాంధ్ర-అమడగూరు: మండల కేంద్రంలోని బస్టాండ్ ఆవరణంలో బుధవారం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నూతన ముఖ్యమంత్రిగా నారా చంద్రబాబు నాయుడు ప్రమాణ స్వీకారోత్సవం సందర్భంగా మండలంలోని టిడిపి, జనసేన, బిజెపి పార్టీల నాయకులు కార్యకర్తలు మండల ప్రజలు పెద్ద సంఖ్యలో తరలివచ్చి భారీ కేక్ ను కట్ చేసి ఉల్లాసంగా ఉత్సాహంగా. మిఠాయిలను ఒకరికొకరు తినిపించుకున్నారు. ఈ సందర్భంగా నాయకులు శ్రీనివాసరెడ్డి, మాజీ ఎంపీటీసి రాజారెడ్డి మాట్లాడుతూ నారా చంద్రబాబు నాయుడు ఎన్నికల ప్రచారంలో ఇచ్చిన హామీలు మెగా డీఎస్సీ, ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ రద్దు, స్కిల్ సెన్స్, పెన్షన్లు పెంపు, వంటి కీలక హామీలపై సంతకాలు చేసిన సందర్భంగా ప్రజల్లో కొత్త ఆశలు కొత్త నమ్మకం కలిగిందన్నారు. రాబోవు కాలంలో ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రం స్వర్ణ యుగములా మారుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఒంటరి ఆదినారాయణ రెడ్డి, సానేవారి పల్లి రాజారెడ్డి, బోనాల మాభు, ఫ్యాన్సీ స్టోర్ నాగరాజు, తౌఫిక్ సాబ్, మామిడి మాకులపల్లి రాజారెడ్డి, బాలకృష్ణ, కృష్ణమూర్తి, రామకృష్ణ, రామ్ లాల్, కూటమి నాయకులు, కార్యకర్తలు, మండల ప్రజలు పాల్గొన్నారు.

అగళి మండలంలో..

విశాలాంధ్ర-అగళి : మండలంలోని పలు గ్రామాల్లో బుధవారం చంద్రబాబు ప్రమాణ స్వీకారాన్ని పురస్కరించుకొని ఘనంగా సంబరాలు జరుపుకొన్నారు. ఇరిగేపల్లి గ్రామం లో సర్పంచ్ లక్ష్మమ్మ లింగరాజు మాజీ సర్పంచ్ లింగన్న ఆధ్వర్యంలో బస్ స్థాండ్ ఆవరణంలోనూ ఈరమల్లమ్మ దేవాలయం లో ప్రత్యేక పూజలు నిర్వహించారు. కూటమి అధికారంలోకి రావడం తోపాటు బుధవారం గన్నవరం మండలం కేసరపల్లి గ్రామ సమీపాన ఐటి పార్క్ దగ్గర చంద్రబాబు ప్రమాణ స్వీకారం చేసిన తరుణంలో మండలం లోని నాయకులు కార్యకర్తలు ప్రత్యేక ప్రసారాన్ని టివి ముందు కూర్చొని విక్షించారు. చంద్రబాబు ముఖ్యమంత్రిగా గన్నవరం మండలం కేసరపల్లి గ్రామంలోని ఐటీ పార్క్ సమీపంలో బుధవారం ప్రమాణ స్వీకార కార్యక్రమం లో జడ్పిటిసి ఉమేష్, మండల ప్రధాన కార్యదర్శి జయన్న, మాజీ సింగిల్ విండో అధ్యక్షులు శ్రీనివాసులు, కోడి పల్లి రమేష్, కెంచు యాదవ్, ఇరిగేపల్లి అశోక్, కసాపురం శివన్న తదితరులు పాల్గొన్నారు.

కొత్తచెరువులో ..

విశాలాంధ్ర-కొత్తచెరువు: రాష్ట్ర ముఖ్యమంత్రిగా నాలుగవసారి ప్రమాణ స్వీకారం చేస్తున్న నారా చంద్రబాబు నాయుడు, మంత్రి మండలి ప్రమాణ స్వీకార కార్యక్రమాన్ని రాజధానిలో నిర్వహించగా కొత్త చెరువులోనే ఎన్టీఆర్ విగ్రహం వద్ద టీడీపీ నాయకులు ,జనసేన ,బిజెపి నాయకులు ,కార్యకర్తలు భారీ సంబరాలు నిర్వహించారు. అక్కడ ఎల్ఈడి స్క్రీన్ ని ఏర్పాటు చేసి వాటిని ప్రజలు వీక్షించారు. అక్కడ కేక్ కట్ చేసి ఈ వేడుకలను ఘనంగా నిర్వహించారు. అలాగే అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. బాణసంచా పేల్చి బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మండలంలోని అధిక సంఖ్యలో పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొని విజయవంతం చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ వాణి ,మాజీ జెడ్పిటిసి లక్ష్మీనారాయణ, టిడిపి నాయకులు నాగేంద్ర ప్రసాద్, శివ ,వంశీ కిషోర్, ఆలకుంట శ్రీనివాసులు, కిరణ్, రాహుల్, రమేష్ ,నాగేంద్ర ,లోచర్ల పెద్దన్న ,తదితరులు పాల్గొన్నారు.

చంద్రబాబు నాయుడితోనే రాష్ట్రాభివృద్ధి

విశాలాంధ్ర-నల్లమాడ: ఏపి రాష్ట్రం అభివృద్ధి చెందాలంటే ఏపి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు తోనే సాధ్యమని టీడీపీ నాయకుడు బుట్టి నాగభూషణం నాయుడు పేర్కొన్నారు. బుధవారం మండల కేంద్రము లోని ఎంపీడీఓ కార్యాలయం ఎదుట దివంగత నేత నందమూరి తారక రామారావ్ విగ్రహా నికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. అనంతరం కేక్ కట్ చేసి పంచిపెట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నవ్యాంధ్ర నిర్మాత నారా చంద్రబాబునాయుడు నాలుగో సారి ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేపట్టినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ బుట్టి నాగభూషణ నాయుడు, పటాన్ బాబావాలి, నరసింహులు, పాపారాయుడు, శేవే నాయక్, షేక్షావలి, పి శ్రీనివాసులు, డి తిరుమలరెడ్డి, వై మోపిరెడ్డి, ధనుంజయ, దేశం నాయకులు కార్యకర్తలు భారీ సంఖ్యలు పాల్గొన్నారు.

బత్తలపల్లిలో మిఠాయిలు పంచిన టీడీపీ నేతలు

విశాలాంధ్ర-బత్తలపల్లి: టీడీపీ జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడు నాల్గవసారి ముఖ్యమంత్రిగా ప్రమాణస్వీకారం చేస్తున్న సందర్భంగాబత్తలపల్లి లో ఆ పార్టీ నాయకులు సంబరాలను ఘనంగా నిర్వహించారు. ముందుగా నాలుగు రోడ్ల కూడలిలో బాణా సంచాలు వెలిసి అనంతరం ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులు అర్పించి, కేక్ కట్ చేసి అభిమానులకు మిఠాయిలు పంపిణీ చేశారు. అనంతరం ఆయన సేవలను కొనియాడారు ఈ కార్యక్రమంలో నెట్టెం మల్లికార్జున, నెట్టెం అశోక్,నెట్టెం రామకృష్ణ, బొమ్మినేని శ్రీరాములు, బొమ్మినేని సురేందర్ నాయుడు, జాంపుల అప్పస్వామి, పల్లపోతుల శ్రీరాములు, నాగరాజు, అభిలాష్, నాగార్జునరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

గుర్తుతెలియని వ్యక్తి మృతి...

విశాలాంధ్ర-పెనుకొండ : పెనుకొండ నగర పంచాయతీ పరిధిలోని వెంకటాపురం తండా బస్టాప్ వద్ద గుర్తు తెలియని వ్యక్తి సుమారు 80 సంవత్సరాలు అనారోగ్య కారణంతో బస్టాండ్ లో మరణించి ఉన్నాడని సదరు వృద్ధ వ్యక్తిని పెనుకొండ ప్రభుత్వాసుపత్రికి తరలించామని ఎవరైనా ఈ వ్యక్తిని గుర్తుపట్టగలతే పోలీసులకు వివరాలు తెలియజేయాలని పెనుకొండ ఎస్సై రాజేష్ తెలిపారు.